విండో ద్వారానే ధాన్యం కొనుగోలు చేయాలి

ధర్మారం,ఏప్రిల్9: మండలంలోని నర్సింగాపూర్‌లో కొన్నేళ్ల నుంచి పత్తిపాక సింగిల్ విండో అధ్వర్యంలో ధాన్యం కొనుగోళ్లు జరిగాయని, ప్రస్తుతం యథా స్థితిని కొనసాగించాలని విండో పాలక వర్గ సభ్యులు, రైతులు ప్రభుత్వ విప్,ధర్మపురి ఎమ్మెల్యే అడ్లూరి లక్ష్మణ్ కుమార్‌కు విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు మంగళవారం మండల కేంద్రంలో విప్ లక్ష్మణ్ కుమార్‌ను పత్తిపాక విండో చైర్మన్ నోముల వెంకట్ రెడ్డి,డైరెక్టర్ బద్దం లింగారెడ్డి, నాయకులు బంగుటపు కొమురయ్య,గొడుగు మల్లయ్యతో పాటు రైతుల సంతకాలతో కూడిన వినతి పత్రాన్ని అందజేశారు. జిల్లా సహకార అధికారి ఆదేశాల మేరకు ఈ నెల 2న విండో పరిధిలోని 6 గ్రామాల్లో కొను గోలు కేంద్రాలను అధికారులు ప్రారం భించారని వారు వివరించారు. కేంద్రాన్ని ప్రారంభించిన తర్వాత డీఆ ర్డీవో నర్సింగాపూర్‌లో సెర్ప్ ద్వారా కేంద్రాన్ని ఏర్పాటు చేసేందుకు అను మతి ఇచ్చారని వారు వివరించారు.రైతు లంతా విండో ద్వారానే ధాన్యం కొను గోలు చేయాలనే సుముఖతతో ఉన్నారని వివరించారు. సెర్ప్ కేంద్రానికి అనుమతి ఇవ్వవద్దని కోరారు. అధికారులతో మా ట్లాడి సమస్యను పరిష్కరిస్తామని లక్ష్మణ్ కుమార్ హామీ ఇచ్చినట్లు విండో చైర్మన్ తెలిపారు.

చిన్నారి వైద్య ఖర్చులకు లయన్స్ క్లబ్ సాయం

రామగిరి, ఏప్రిల్ 9: ఇటీవల కల్వ చర్లలో కుక్కల దాడిలో లక్ష్మణ్ కుమా రుడు మహవీర్ చౌహాన్ తీవ్రంగా గాయ పడిన విషయం విదితమే. తలకు, కంటి కి బలమైన గాయాలు కావడంతో ఇప్ప టికే చికిత్సకు రూ.3లక్షల వరకు ఖర్చు చేశారు. వారి ఆర్థిక పరిస్థితిని మాజీ జడ్పీటీసీ వెంకటరమణారెడ్డి లయన్స్ క్లబ్ అధ్యక్షుడు మొలుమూరి శ్రీనివాస్ దృష్టికి తీసుకవెళ్లారు. అత్యవసర చికిత్స కోసం లయన్స్ క్లబ్ సభ్యుల సహకా రంతో విరాళాలు పోగు చేశారు. రూ. 9500 నగదు, బెల్లం జ్యోతి శ్రీనివాస్ నిత్యావసర సరుకులు మంగళవారం అందజేశారు. క్లబ్ కోశాధికారి కొంక పోచం, ఆర్గనైజర్ సురేశ్‌బాబు, కళాధర్ రెడ్డి, మేకల మారుతి, తీగల శ్రీధర్, పున్నం మధుకర్ రెడ్డి, కుమారస్వామి, సిద్ధం మురళి, గోవింద్, ఉత్తమ్ సింగ్ తదితరులు పాల్గొన్నారు.

నమస్తే తెలంగాణ CLASSIFIED

WANTED

jobs Apply Now!

★హరేకృష్ణ హోంకేర్, హైదరాబాద్ నందు వృద్ధులను, పేషెంట్స్‌ను చూసుకొనుటకు వర్కర్స్, నర్సులు కావలెను. ఉచిత వసతి, భోజనం. జీతం: 16K to 18K, ఏజెంట్ కమీషన్: 6K. Ph: 9640468899 / 9640258899.
NT-311821-All

CHANGE OF NAME

★I, SIRIPURAPU PRASAD, R/o. 1-132, Gopalraopet, Ramadugu, Karimnagar, TS, Have changed my name as SIRIPURAM PRASAD, S/o. SATHYANARAYANA
NT-328448

★I, KANKANALA PRABHAKAR, R/o. 5-53/1, Ghanmukla, Veenavanka, karimnagar, TS, Have changed my name as KANKANALA PRABHAKAR REDDY, S/o. KANKANALA MALLA REDDY
NT-328448

★I, KANKANALA MALLAIAH, R/o. 1-84, Ellandhakunta, Karimnagar, TS. changed my name as KANKANALA MALLA REDDY, S/o. RAJAPAPAIAH
NT-328448

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధము లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

Classified Ads
మీకు కావలసిన సమాచారం కొరకు సులభమైన మార్గం.. మన నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్‌లో ప్రకటన ఇవ్వడం
4 లైన్ల ప్రకటన కేవలం 200/- మాత్రమే
ప్రతి ఎక్స్‌ట్రా లైన్‌కి 50/- మాత్రమే
3+1 స్కీం కలదు
ప్రకటనల విభాగం...
GST 5% వర్తించును
Cell: 91827 77571
91827 77194

పెద్దపల్లి టౌన్ : సాయి బాబా దేవాలయంలో ఉగాది పచ్చడి పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే విజయరమణారావు

గోదావరిఖని : ఉగాది పచ్చడి పంపిణీ చేస్తున్న రామగుండం ఎమ్మెల్యే

ఇంటింటా.. నవ వసంతోత్సవం

శోభకృత్ నామ సంవత్సరానికి వీడ్కో లు పలికి క్రోధి నామ సంవత్సరానికి స్వాగతం పలుకుతూ జిల్లాలో ఉగాది వేడుకలు వైభవంగా నిర్వహించు కున్నారు. తొలి తెలుగు పండుగ ఉగాదిని పురస్కరించుకొని మంగళ వారం ఉదయం నుంచే ఇంటి గుమ్మా లను మామిడి తోరణాలతో అలంకరిం చారు. పలువురు ప్రత్యేక పూజలు నిర్వ హించారు. ఇండ్లలో షడ్రుచులతో ఉగాది పచ్చడి, భక్షాలు చేసి ఇంటిల్లి పాది సేవించారు. సా యంత్రం వేళ ఆల యాల్లో పంచాంగ శ్రవణం నిర్వహిం చారు. పలువురు హాజరై తమ రాశి ఫలాలను తెలుసుకున్నారు. కాగా, ఉగాది పర్వదినం పురస్కరించు కొని పలు రాజకీయ పార్టీలు, స్వచ్ఛంద సంస్థలు, వీహెచ్‌పీ, భజ రంగ్ దళ్‌ల ఆధ్వర్యంలో వేర్వేరుగాల వేడుకలు నిర్వహించారు. చౌరస్తాల్లో ఉగాది పచ్చడి పంపిణీ చేసి శుభాకాం క్షలు తెలిపా రు. అలాగే ప్రధాన వ్యాపార కూడళ్లలో పలు స్వచ్ఛంద సంఘాలు ఉగాది పచ్చడిని పంపిణీ చేశాయి.

రామగిరి : ఆర్జీ-3, ఏపీఏ జీఎం సుధాకర్ రావు

పెద్దపల్లిరూరల్/జూలపల్లి/కాల్వశ్రీరాంపూర్/ ఓదెల/ధర్మారం, ఏప్రిల్9: పెద్దపల్లి నియోజకవర్గం లోని ఆయా మండలాల్లో ఉగాది వేడుకలు ఘనం గా నిర్వహించారు. ప్రజలందరూ సుఖసంతోషా లతో ఉండాలని పెద్దపల్లి ఎమ్మెల్యే విజయరమణా రావు అన్నారు. పెద్దపల్లి పట్టణంలోని శాంతినగర్ శ్రీసీతారామ స్వామి, సాయి బాబా ఆలయాల్లో ఎమ్మెల్యే పూజలు చేశారు. భక్తులు, ప్రజలకు ఉగాది పచ్చడి పంపిణీ చేశారు. పెద్దపల్లి మండలం గౌరె డ్డిపేట జీలుగుల,పెద్దకల్వలలలోని మల్లికార్జున స్వామి ఆలయాల్లో స్వామివారికి పట్నాలు వేశారు. బోనాలు సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు. పెద్దకల్వ లలో ఎడ్ల బండ్ల ప్రదర్శన, బోనాలతో ఊరేగింపు నిర్వహించారు. పెద్ద బొంకూర్‌లో మిట్ట పల్లి శ్రీనివాస్ ఆద్వర్యంలో గోమాత పూజలు చేశారు. జూలపల్లి మండలంలోని ఆలయాల్లో వేద పండితులు పంచాంగ పఠనం చేశారు. ఎంపీపీ కూసుకుంట్ల రమాదేవి, జడ్పీటీసీ సభ్యుడు బొడ్డుల లక్ష్మణ్, ఎంపీటీసీ సభ్యుల ఫోరం మండలాధ్యక్షుడు దండె వెంకటేశం ప్రజలకు శుభాకాంక్షలు తెలిపారు. ఓదెల మండలం కొలనూర్ శివారు గుట్టలలోని అతి పురాతన మల్లన్న ఆలయంలో పూజలు జరి గాయి. ఒగ్గు పూజారులతో పట్నాలు వేయించి, బోనాలతో మొక్కులు చెల్లించారు. కాల్వశ్రీరాంపూర్ మండలం లో నిర్వహించిన వేడుకల్లో ఎంపీపీ నూనేటి సంపత్, జడ్పీటీసీ వంగళ తిరుపతిరెడ్డి, పలువురు ప్రజాప్రతినిదులు, తదితరులు పాల్గొన్నారు.

గోదావరిఖని/కోల్‌సిటీ/ఫర్టిలైజర్‌సిటీ/ జ్యోతి నగర్/యైటింక్లయిన్ కాలనీ, ఏప్రిల్ 9: గోదావరి ఖని ప్రధాన చౌరస్తాలోని వైట్ హౌస్‌లో దీటి బాల రాజు ఆధ్వర్యంలో ఉగాది వేడుకలు నిర్వహించారు. రామగుండం ఎమ్మెల్యే ఎంఎస్ రాజ్‌ఠాకూర్ ఉగాది పచ్చడి పంపిణీ చేశారు. మేయర్ బంగి అనిల్‌కు మార్, కార్పొరేటర్లు మహంకాళి స్వామి, ముస్తఫా, నాయకులు పాతపెల్లి ఎల్లయ్య, లింగస్వామి, గట్ల రమేశ్, రాజిరెడ్డి, బుచ్చరెడ్డి, ఉల్లంగుల రమేశ్, సన్ని, మద్దెల శ్రీనివాస్, సిరాజుద్దీన్, అంజయ్య, శంకర్ పాల్గొన్నారు. ఆర్జీ-1 జీఎం కార్యాలయంలో జీఎం చింతల శ్రీనివాస్ ఉద్యోగులకు, అధికారు లకు, ఉగాది పచ్చడిని పంపిణీ చేశారు. సింగరేని సీఎండీ బలరాం ఉగాది శుభాకాంక్షల సందేశాన్ని అందరికీ చదివి వినిపించారు. గనులు, డిపార్ట్‌మెం ట్లలో ఉగాది పచ్చడి పంపిణీ నిర్వహించారు. కార్య క్రమంలో ఎస్‌వోటు జీఎం రామ్మోహన్, పీఎం లక్ష్మీ నారాయణ, ఇంజినీరు రామ్మూర్తి, ఏజీఎం ఆంజ నేయులు, సివిల్ నాగేశ్వరరావు, ఎన్విరాన్‌మెట్ అధికారి ఆంజనేయ ప్రసాద్, డీజీఎం ధనలక్ష్మి, సర్వే ఆఫీసర్ ప్రభాకర్, ఆడిట్ అధికారి రాజం, డీజీఎం శ్రీనివాస్, ఎస్టేట్ అధికారి బాల సుబ్ర హ్మణ్యం, అభిలాష్, సారంగపాణి, హనుమంత రావు ఉన్నారు. గోదావరిఖని గాంధీనగర్‌లో గల ఎండీహెచ్‌డబ్ల్యూఎస్ అనాథ పిల్లల ఆశ్రమంలో నిర్వాహకులు పోచంపల్లి రాజయ్య-భూలక్ష్మి దంప తుల ఆధ్వర్యంలో వేడుకలు నిర్వహించారు. గోదా వరిఖని బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో కోర్టులో వేదపండితులు వొజ్జల వెంకటేశ్వర్లు పంచాంగ పఠనం చేశారు. ఇక్కడ బార్ అసోసియేషన్ అధ్య క్షుడు తౌటం సతీశ్, ప్రధానకార్యదర్శి జవ్వాజి శ్రీని వాస్, కమిటి సభ్యులు రామటెంకి శ్రీనివాస్, ఇరు గురాల మహేందర్, గోశిక ప్రకాశ్, గుజ్జేటి సత్యనా రాయణ, దూడపాక లింగస్వామి, వరలక్ష్మి, దామ సంతోష్, న్యాయవాదులు కిషన్‌రావు, పూర్మ శ్రీని వాస్, సంజయ్‌కుమార్, ఉమర్, కుమార్, ముచ్చ కర్తి కుమార్, శ్రీధర్, సురేశ్, సుజాత ఉన్నారు. విశ్వ హిందూ పరిషత్, బజరంగ్‌దళ్ గోదావరిఖని శాఖ ఆధ్వర్యంలో ప్రధాన చౌరస్తాలో నిర్వహించిన వేడుకల్లో ఎమ్మెల్యే మక్కాన్‌సింగ్ రాజ్‌ఠాకూర్ పాల్గొని ఉగాది పచ్చడి, పంపిణీ చేశారు. ఇక్కడ తెలంగాణ గోరక్ష ప్రముఖ్ ఇసంపెల్లి వెంకన్న, అయోధ్య రవన్న, నేరేడు కొమ్మ వెంకటస్వామి, బండ సమ్మన్న, పొన్నం అంజన్న, నగర కార్యదర్శి మ్యాడగోని రవీందర్, కొండపర్తి లింగన్న, సంపత్, శ్రీనివాస్, రాజు, జిమ్ము సమ్మ న్న, జలంధర్, అర వింద్, శశికుమార్ ఉన్నారు. ఆర్జీ-2 ఏరియా జీఎం కార్యాలయంలో జీఎం ఎల్‌వీ సూర్యనారా యణ ఉగాది పచ్చడి, స్వీట్లు పంపిణీ చేశారు. వేడు కల్లో డీజీఎం (ప) రాజేంద్రప్రసాద్,బచ్చ రవీందర్, వేణుగోపాల్, జే. సునీత, పిట్ సెక్రటరీ సీహెచ్ మహేందర్ పాల్గొన్నారు. ఉగాది పండుగ పర్వది నంను పురస్కరించుకోని మంగళవారం ఎన్టీపీసీ టౌన్‌షిప్‌లోని శ్రీ హరి హర దేవాలయం ప్రాంగ ణంలోని గాయత్రీ మాత ఆలయంలో ఉత్సవ కమిటీ, జ్యోతిక రిక్రియేషన్ క్లబ్ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో ఎన్టీపీసీ ఎగ్జిక్యూటీవ్ డైరెక్టర్ కేధార్ రంజన్‌పాండు ఉగాది పచ్చడి పంపిణీ చేశారు. అనంతరం ఎన్టీపీసీ ఈడీ అర్చకులను సన్మానించారు.

ప్రజలకు అంతా మంచే జరగాలి

మంథని/మంథనిరూరల్/రామగిరి/ కమా న్‌పూర్/ముత్తారం, ఏప్రిల్ 9: శ్రీక్రోది నామ సంవ త్సరంలో ప్రజలందరికీ మంచే జరగాలని జిల్లా పరిషత్ చైర్మన్, బీఆర్ఎస్ మంథని నియోజ కవర్గ ఇన్‌చార్జి పుట్ట మధూకర్ ఆకాంక్షించారు. ఉగాది పండుగ వేడుకలను మంథనిలోని రాజ గృహలో హిందూ, ముస్లిం, క్రైస్తవులతో కలిసి పుట్ట మధూకర్, ఆయన సతీమణి పుట్ట శైలజ ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు ఎగోలపు శంకర్‌గౌడ్, తగరం శంకర్‌లాల్, ఎంఎస్.రెడ్డి, బెల్లంకొండ ప్రకాశ్‌రెడ్డి, ఆరెపల్లి కుమార్, గొబ్బూరి వంశీ, కాయితి సమ్మయ్య, ఆసిఫ్ పాల్గొన్నారు. కమాన్‌పూర్‌లోని ఆదివరాహ స్వామి ఆలయం లో భక్తులు స్వామివారి దర్శనం కోసం బారు లు తీరారు. కల్యాణ మండపంలో సముద్రాల వేణుగోపాల చార్యులు, రామానుజం పంచాంగ శ్రవణం నిర్వహించారు. పలువురు దాతలు పులిహోర ప్రసాదం, తాగునీటి వసతి కల్పించారు. భక్తులకు ఇబ్బందులు కలగకుం డా దేవాదాయ శాఖ ఇన్‌స్పెక్టర్ సుజాత, ఈవో కాంతారెడ్డి చర్యలు చేపట్టారు. గోదావరిఖని టూ టౌన్ సీఐ రవీందర్, ఎస్సై మామిడాల చంద్రశేఖర్ ఆధ్వర్యంలో పోలీస్ బందోబస్తు నిర్వహించారు. సింగరేణి ఆర్జీ-3 జీఎం కార్యా లయం ఆవరణలో ఆర్జీ-3, ఏపీఏ జీఎం సుధాకర్ రావు వేడుకలను ప్రారంభించారు. ఉద్యోగులకు శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో ఇంజినీర్ ఎలీషా, ఎస్‌వోటు జీఎం రఘుపతి, సత్యనారాయణ, ఫైనాన్స్ ఏజీఎం శ్రీనివాసులు, భద్రత అధికారి వెంకట రమణ, అధికారులు చంద్రశేఖర్, రవీందర్, రాజారెడ్డి, ఐలయ్య, సుధాకర్, చంద్రశేఖర్ తదితరులున్నారు.

కోల్‌సిటీ : ఉగాది పచ్చడి పంపిణీ చేస్తున్న అనాథాశ్రమ నిర్వాహకులు

జూలపల్లి : పంచాంగం వింటున్న భక్తులు

రేషన్ బియ్యం పట్టివేత

పట్టుబడిన వాహనం

మంథని, ఏప్రిల్ 9: పేదలకు ప్రభుత్వం ద్వారా సరఫరా అవుతున్న రేషన్ బియ్యాన్ని కొంత మంది అక్రమంగా తరలిస్తూ కాసులు సంపాదించుకుంటున్నారు. రేషన్ షాపుల ద్వారా సేకరించిన రేషన్ బియ్యాన్ని అక్రమంగా తరలిస్తుండగా మం డలంలోని నాగారం సమీపంలో మంథనికి చెందిన పలువురు మంగళవారం పట్టుకొని పోలీసులకు సమాచారం అందించారు. ఆటో ట్రాలీలో దాదాపు 40 క్వింటాళ్ల రేషన్ బియ్యాన్ని తరలిస్తుండగా మండలంలోని నాగారం సమీపంలో పట్టుకు న్నారు. బియ్యం అక్రమంగా తరులుతున్న విషయాన్ని పోలీసుల కు సైతం సమాచారం అందించారు. రేషన్ డీలర్ల నుంచి సేకరిం చిన ఈ బియ్యాన్ని పార్వతీ బ్యారేజీ మీదుగా జైపూర్, చెన్నూరు మండలాల నుంచి సరిహద్దుల్లో ఉన్న మహారాష్ట్రలోని సిర్పోంచ ప్రాంతానికి తరలించి అధిక ధరలకు కొందరు స్మగ్లర్లు విక్రయించి సొమ్ము చేసుకుంటున్నారు. ఈ దందా గత కొద్ది రోజులుగా గుట్టు చప్పుడు కాకుండా సాగుతున్నా ఎవరు పట్టించుకోవడం లేదని ఆరోపణలు వినిపిస్తున్నాయి. నేరుగా ప్రభుత్వం సరఫరా చేసిన గన్నీ సంచుల్లోనే అక్రమంగా బియ్యాన్ని తరలిస్తున్న విషయాన్ని పోలీసులకు సమాచారం ఇవ్వగా దీనిపై ఏ విధంగా స్పందిస్తారో వేచి చూడాల్సి ఉంది.

చలివేంద్రం ప్రారంభం

పెద్దపల్లి టౌన్, ఏప్రిల్ 9: జిల్లా కేంద్రంలో నివాసం ఉంటున్న ప్రభుత్వ ఉపాధ్యాయులందరూ ముందుకు చలివేంద్రం ఏర్పాటు చేయడం అభినందనీయమని జిల్లా అదనపు కలెక్టర్ శ్యాంప్రసాద్ లాల్ అన్నారు. మంగళవారం అయ్యప్ప దేవాలయం వద్ద అద నపు కలెక్టర్ శ్యాంప్రసాద్ లాల్ చలివేంద్రాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడారు. క్రోది నామ సంవత్సరం ఉగాధి పండుగ పురస్కరించుకొని ఉపాధ్యాయులందరూ రెస్సిడెంట్ టీచర్స్ అసోసియేషన్ ఏర్పాటు చేసి సమష్టి నిర్ణయంతో ప్రజలకు ఉపయోగపడే చలివేద్రం ఏర్పాటు చేయడం చాలా సంతోకర విష మన్నారు. ప్రతి ఒక్కరూ సేవా దృక్పథం, సామాజిక సేవా అలవ ర్చుకోవాలని సూచించారు. మండే ఎండలకు అనేక రకాల పను లమీద జిల్లా కేంద్రానికి వచ్చే ప్రజలకు చలివేద్రం ఎంతగానొ పయోగపడుతుందన్నారు. చలివేద్రం ఏర్పాటుకు సహకరిస్తున్న ఉపాధ్యాయులను అదనపు కలెక్టర్ ప్రత్యేకంగా అభినందించారు. ఇక్కడ రెస్సిడెంట్ టీచర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు సాదుల వెంక టేశ్వర్లు, ప్రధాన కార్యదర్శి వేగోళం సత్యనారాయణ, సభ్యులు హనుమంతు, సురేందర్, మహేందర్‌రెడ్డి, ప్రవీణ్, ఫణిందర్, ఆగయ్య, రాంరెడ్డి, జీవన్‌రాజు, సత్యనారాయణ, జితేందర్‌రెడ్డి, తాళ్ళపల్లి నరేందర్, ఆరెపల్లి కుమారస్వామి పాల్గొన్నారు.

సీపీఐ నేత రాజేశ్వరరావుకు నివాళి

రాజేశ్వరరావు చిత్రపటానికి పూలమాల వేస్తున్న నాయకులు

కోల్‌సిటీ, ఏప్రిల్ 9: సీపీఐ మాజీ జాతీయ ప్రధాన కార్యదర్శి చంద్ర రాజేశ్వరరావు 30వ వర్ధంతి వేడుకలను మంగళవారం గోదావరిఖని భాస్కర్ రావు భవన్‌లో ఘనంగా నిర్వహించారు. ఆ పార్టీ నగర కార్యదర్శి కే.కనకరాజ్ హాజరై సీఆర్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. తన యావదాస్తిని పేదలకు పంచిన త్యాగశీలి, ధనిక పేద తేడాల్లేని సమ సమాజ నిర్మాణమే ధ్యేయంగా జీవితాంతం కృషి చేసిన ఆదర్శమూర్తి సీఆర్ అని కొనియాడారు. కమ్యూనిస్టు విలువలకు ఆయన చిరునామా అని, తొలితరం కమ్యూనిస్టు ఉద్యమ అగ్ర నాయకులలో ఒకరైన సీఆర్ చిన్న వయసులోనే అన్యాయాలను ఎదిరించి పోరాటాలు చేశాడన్నారు. కార్యక్రమంలో నాకులు గోసిక మోహన్, గోవర్ధన్, కే.స్వామి, తాళ్లపల్లి మల్లయ్య, మాటేటి శంకర్, మడికొండ ఓదెమ్మ, శనిగరపు చంద్రశేఖర్, కన్నం లక్ష్మీనారాయణ, లెనిన్, మార్కపురి సూర్య, రాజయ్య, నవీన్, తిరుమల, రేణుక తదితరులు పాల్గొన్నారు.

ఉగాది పురస్కారాలు అందజేత

పెగడ రమేశ్ యాదవ్‌ను సన్మానిస్తున్న యాదవ మహాసభ నాయకులు

పెద్దపల్లి, ఏప్రిల్9: యాదవ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో పెద్దపల్లి రియల్ ఎస్టేట్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు పెగడ రమేశ్ యాదవ్ సౌజన్యంతో ఉగాది పురస్కారాలు అందజేశారు. అఖిల భారత యాదవ మహా సభ, చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో మంగ శవారం జిల్లా కేంద్రంలోని సిరి ఫంక్షన్ హాల్‌లో శ్రీ క్రోధి నామ తెలుగు నూతన సంవత్సర ఉత్సవాలకు అఖిల భారత యాదవ మహాసభ జాతీయ కార్యదర్శి అయి లబోయిన రమేష్ యాదవ్, రాష్ట్ర ఉపాధ్య క్షుడు మేకల రాజేందర్ యాదవ్, జాతీయ కౌన్సిల్ మెంబర్ సందనవేని మహేందర్ యాదవ్ హాజరయ్యారు. ముందుగా జ్యోతి ప్రజ్వలన చేసి శ్రీ కృష్ణునికి ప్రత్యేక పూజ చేశారు. వేద పండితులు కొండపాక శ్రీనివాస చార్యులు పంచాంగ పఠనం చేశారు. జిల్లా లోని యాదవులను గుర్తించి ఉగాది పురస్కా రాలు అందజేశారు. సాహితీ, సేవా రంగంలో ధర్మారం మండలానికి చెందిన రచ యిత సత్తననేని రాజు యాదవ్, సాంస్కృతిక సేవా రంగంలో ఓదెల మండలానికి చెందిన ఓగ్గు కళాకారుడు కుక్కల కుమార్ యాదవ్, రాజకీయ రంగంలో రామగిరి జడ్పీటీసీ మ్యాదరవేని శారద కుమార్, మహిళా సేవ రంగంలో ధర్మారం ఉప సర్పంచ్ ఆవుల లత శ్రీనివాస్, స్వచ్ఛంద సేవ రంగంలో ఉపా ధ్యాయుడు చేగొండ రాజ్‌కుమార్ యాదవ్ సన్మానించి, జ్ఞాపిక అందజేశారు. యాదవ చారిటబుల్ ట్రస్ట్ జిల్లా అధ్యక్షుడు మారం తిరుపతి యాదవ్ అధ్యక్షతన నిర్వహించిన కార్యక్రమంలో మేకల మల్లేశం యాదవ్, గంట రాములు యాదవ్, సందనవేని రాజేం దర్, సునీత యాదవ్, నర్సింహ యాదవ్, తోట్ల తిరుపతి యాదవ్, తమ్మడబోయిన ఓదెల యాదవ్, మంద భాస్కర్ యాదవ్, వేల్పుల నాగరాజు యాదవ్, ఉప్పరి శ్రీనివాస్ యాదవ్, పర్వతాలు యాదవ్, మల్లేశ్ యాదవ్, నర్సయ్య, రమేశ్, శ్రీనివాస్ తదిత రులు పాల్గొన్నారు.

నేడు విచారణ

కమాన్‌చౌరస్తా, ఏప్రిల్ 9: ఎల్ఎండీ కాంప్లెక్స్ పరిధిలోని పలువురు ఉపాధ్యా యుల జీతాల చెల్లింపులో అక్రమాలు జరిగా యని ఉపాధ్యాయులు జిల్లా విద్యాధికారికి ఫిర్యాదు చేయగా, విచారణ కమిటీ ఏర్పాటు చేసి, బుధవారం నుంచి విచారణ చేయను న్నారు. ఈ మేరకు జిల్లా అధికారులు ఉత్త ర్వులు విడుదల చేశారు. సుమారు రెండేళ్లుగా మెడికల్, తదితర సెలవుల్లో వెళ్లిన ఉపాధ్యా యుల జీతాలు మంజూరు చేయకుండా, వారి నుంచి తిరిగి తీసుకున్న డబ్బులు ట్రెజ రీకి చెల్లించకుండా, దాదాపు రూ. 10 లక్షలు ఓ ప్రధానోపాధ్యాయుడు సొంతానికి వాడు కున్నారన్న ఆరోపణలు ఉన్నాయి.

నిత్యావసరాలు అందజేత

కోల్‌సిటీ, ఏప్రిల్ 9: వీహెచ్ఆర్ ఫౌం డేషన్ ఆటో డ్రైవర్లకు అండగా నిలిచింది. రామగుండం నియోజక వర్గం పరిధిలోని పలు డివిజన్లలో మంగళవారం నిరుపేద ఆటో డ్రైవర్ల కుటుంబాలకు ఫౌండేషన్ వ్యవస్థాపకుడు, ఎన్నారై వ్యాల్ల హరీశ్‌రెడ్డి తండ్రి రాంరెడ్డి బియ్యంతోపాటు నిత్యావ సర సరుకులను అందజేశారు. కార్యక్రమం లో వీహెచ్ఆర్ రామగుండం టీం సభ్యులు, ఆటో యూనియన్ నాయకులు, డ్రైవర్ల కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

కాపర్ వైర్ చోరీ

ముత్తారం, ఏప్రిల్ 9: ఖమ్మంపల్లి పంచా యతీలోని సందరెల్లి శివారులోని 15 మంది రైతుల మోటర్లకు సంబంధించిన విద్యుత్ కాపర్ వైరు సోమవారం రాత్రి చోరీకి గురైనట్లు రైతులు తెలిపారు. దీంతో ప్రతి రైతుకు సుమారు రూ. 15 వేల నష్టం వాటి ల్లింది. రైతులు మంగళవారం స్థానిక పోలీసు లకు సమాచారం ఇచ్చినట్లు తెలిపారు. పంట చేతికి వచ్చే సమయంలో విద్యుత్ వైర్లు చోరీ జరగడంతో రైతులు ఆందోళనకు గురవుతు న్నారు. దొంగలను పట్టుకొని ఇలాంటి సంఘటన మళ్లీ జరగకుండా చూడాలని రైతులు కోరుతున్నారు.

పీఆర్టీయూ తెలంగాణ ఆవిర్భావ వేడుకలు

కమాన్‌చౌరస్తా, ఏప్రిల్ 9: నగరంలోని సంఘ కార్యాలయంలో మంగళవారం పీఆ ర్టీయూ తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం నిర్వహించారు. సంఘం పతాకాన్ని జిల్లా అధ్యక్షుడు గోనె శ్రీనివాస్ ఎగురవేశారు. ఇక్కడ సంఘం రాష్ట్ర గౌరవాధ్యక్షుడు పాతూరి రాజి రెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి కేతిరి తిరుపతి రెడ్డి, నాయకులు చొల్లేటి శ్రీని వాస్, పులిపాక కిషన్, మ్యాడారం హరికృష్ణ నరుకుల్ల శ్రీధర్ పాల్గొన్నారు.

భక్తులతో కిక్కిరిసిన మల్లన్న ఆలయం

ఓదెల: మేకల బండి రథంతో ఆలయానికి వచ్చిన భక్తులు

ఓదెల, ఏప్రిల్ 9: ఓదెల మల్లికార్జుస్వామి ఆలయానికి మంగళ వారం భక్తులు పోటెత్తారు. తెలుగు కొత్త సంవత్సరం శ్రీ క్రోధి నామ సంవత్సర ఉగాది పర్వదినాన్ని పురస్కరించుకుని మల్లికార్జున స్వామి ఆలయాన్ని భక్తులు దర్శించుకుని ఏడాదంతా మంచి జర గాలని మొక్కుకున్నారు. పరిసర ప్రాంత ప్రజలతో పాటు దూర ప్రాంతాల వారు అధిక సంఖ్యలో వాహనాలతో తరలిరావడంతో ఆలయ అవరణ భక్తులతో కిక్కిరిసిపోయింది. ఎడ్లబండ్లు, ద్విచక్ర వాహనాలు, ట్రాక్టర్లు, హార్వెస్టర్లు, వివిధ రకాల వాహనాలను ఉగాది పండుగ సందర్భంగా ప్రత్యేక పూజలు చేయించుకున్నారు. ఉగాది రోజున వాహనాలకు పూజలు చేయించుకోవడం ఇక్కడ అన వాయితీగా వస్తుంది. దీంతో పెద్ద సంఖ్యలో వాహనాలు తరలి రావ డంతో ఆలయ ప్రాంగణం కిక్కిరిసిపోయింది. శివసత్తుల పూనకా లతో ఆలయ పరిసరాలు హోరెత్తాయి. సుల్తానాబాద్ సివిల్ కోర్టు జడ్జి ప్రియాంక కుటుంబ సమేతంగా మల్లన్న ఆలయాన్ని దర్శించు కుని ప్రత్యేక పూజలు చేశారు.కార్యక్రమాల్లో ఆలయ చైర్మన్ మల్లే శంయాదవ్, ఎంపీపీ రేణుకాదేవి పాల్గొన్నారు.

ప్రత్యేక ఆకర్షణగా మేకల బండ్లు..

మేకలతో బండ్లను కట్టుకుని మల్లన్న ఆలయానికి భక్తులు రావడం ఆకట్టుకుంది. హరిపురం గ్రామానికి చెందిన యాదవులు తమ మొక్కు ప్రకారం మేకలతో బండ్లను కట్టుకుని ఆలయానికి వచ్చారు. ఆలయం చుట్టు ఢమరుకం చప్పుళ్లతో మేకల బండిలను తిప్పుతున్న సమయంలో ఆ బండ్లను భక్తులు ఆసక్తిగా తిలకిం చారు. ప్రతి ఏటా తాము మొక్కు తీరు ప్రకారం మేకలతో ఎడ్లబం డిలతో రావడం అనవాయితిగా వస్తుందని పేర్కొన్నారు.

కుటుంబ కలహాలతో వివాహిత ఆత్మహత్యాయత్నం

పెద్దపల్లి/బెల్లంపల్లి రూరల్, ఏప్రిల్ 9: కుటుంబ కలహాలతో విసుగు చెంది ఓ మహిళ తన ఇద్దరు పిల్లలతో కలిసి ఆత్మహ త్యాయత్నానికి యత్నించగా, గుర్తించిన జీఆర్పీ కానిస్టేబుల్ వారిని కాపాడాడు. ఈ సంఘటన బెల్లంపల్లి పట్టణంలో మంగళ వారం సాయంత్రం చోటు చేసుకుంది. వివ రాలిలా ఉన్నాయి. పెద్దపల్లికి చెందిన వసీమా తన ఇద్దరు కుమారులు రేయాన్ (5), రేహాన్ (3)లతో కలిసి మంగళవారం రాత్రి ఏడున్నర గంటల ప్రాంతంలో బెల్లం పల్లి రైల్వేస్టేషన్ ప్రాంతంలోని నీళ్ల క్వారీలో దూకి ఆత్మహత్యకు యత్నిస్తుండగా జీఆర్పీ కానిస్టేబుల్ రషద్ గమనించి వారిని నిలు పరించి కాపాడాడు. సోమవారం రాత్రి వసీమాకు భర్త షబ్బీర్‌తో గొ